## వడ్ల కొనుగోలుకు సన్నద్ధం కావాలి



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మార్చి13: యాసంగి సీజన్ వడ్ల కొనుగోలుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. యాసంగి సీజన్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రా ల జాబితా, ఇన్‌చార్జీలను ఫైనల్ చేసి ఈనెల మూడో వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ , డీఎంవో ప్రవీణ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**విద్యా ప్రమాణాలు పెంచాలి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడంపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో మంథని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులతో ఎఫ్ఎల్ఎన్ పై సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణపై సూచనలు అందించారు. విద్యా సంవత్సరం ముగిసేలోగా ప్రతి పాఠశాలలో 60 -80 శాతం వరకు ప్రతి విద్యార్థికి చదవడం రాయడంతో పాటు గణితంలో కనీస సామర్థ్యాలు పెంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేత**

పెద్దపల్లి,జ్యోతినగర్, మార్చి13: కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్‌సీ ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న రామగుండం ప్రాంతానికి చెందిన పేద విద్యార్థిని ఎన్ శ్రీజకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తన చాంబర్‌లో ల్యాప్ టాప్ అందజేశారు. 8వ తరగతిలోనే తల్లిని కోల్పోయి తబితా ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్నది. పదో తరగతిలో 10 జీపీఏ, ఇంటర్‌లో 983 మార్కులు సాధించింది. ఇంజినీరింగ్ విద్యకు ల్యాప్ టాప్ అవసరముందని శ్రీజ ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోగా, రూ. 40వేల విలువైన ల్యాప్ టాప్ అందించామని కలెక్టర్ తెలిపారు.

**స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి**

స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. కలెక్టరేట్‌లో మెప్మా లోని స్త్రీనిధిలో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్స్‌తో సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి బకాయిలను వెంటనే కట్టించాలన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని స్పష్టం చేశారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్లను నెలకొల్పాలన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలలో చేరే వారి వయసు సడలించిందని 15 -65 సంవత్సరాల వరకు మహిళ సంఘాలలో చేరవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు ఆకుల వెంకటేశ్, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన అభిమానం

- కేక్ కట్ చేసి.. సేవా కార్యక్రమాలు చేపట్టి..
- ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



మంథని : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, నాయకులు

మంథని, మార్చి13: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. బర్త్ డే కేక్‌లు కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంథని పట్టణంలోని రాజగృహలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసి అనేక మందిని ఏకతాటి పైకి తీసువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు జక్కు శ్రీహర్ష, ఆరెపల్లి కుమార్, ఎక్కేటి అనంతరెడ్డి, పెగడ శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, ఆకుల బాపు, మంథని లక్ష్మణ్, కాయితి సమ్మయ్య, గొబ్బురి వంశీ, తిరుపతి ఉన్నారు.

**టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..**

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 13:సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఓసీపీ-3 కృషి భవన్, బేస్ వర్క్‌షాపులో జరిగిన వేడుకలకు యూనియన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. నాయకులు అబ్బు శ్రీనివాస్‌రెడ్డి, మామిడి తిరుపతి, అనిల్ రెడ్డి, నరేందర్, రమేష్, రవి, సాగి వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, కత్తుల రాజయ్య, తిరుపతి, కుమారస్వామి, రాజేశం, దేవేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, నాగార్జున, గుర్రాల లక్ష్మణ్, మల్లికార్జున్, బండారి రాజేశం, రాంరెడ్డి, ఐలయ్య, రాజేష్, పుట్ట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, మార్చి13: జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలకు 50 కిలోల బియ్యం, పండ్లు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు లైశెట్టి భిక్షపతి, యెన్నం రవీందర్, పల్లె మధు, లవన్ కుమార్,శ్రీనివాస్, బొంకూరి అఖిల్, వరాల సంతోష్, రామ్మూర్తి, జుబేర్, మహేశ్, కుక్క మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పరీక్ష సామగ్రి అందజేత**

జూలపల్లి, మార్చి 13: తెలుకుంటలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రఘువీర్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈవో సరస్వతి, కేజీబీవీ ఎస్‌వో శ్రీలత, మాజీ సర్పంచ్ గొడిశెల రవి, నాయకులు కత్తెర్ల శ్రీనివాస్, చిగురు రవీందర్‌రెడ్డి, సొల్లు శ్యామ్, చొప్పరి శేఖర్, చొప్పరి నర్సింగం, మడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మార్చి 13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సుల్తానాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టా సంబరాలు చేశారు.



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ కార్పొరేటర్ కౌశిక లత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.
- గోదావరిఖని,మార్చి 13

మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జూపెల్లి సందీప్‌రావు, బోయిని రాజమల్లయ్య, తిప్పారపు దయాకర్, సూర శ్యాం, మోలుగూరి అంజయ్య, పురం రమణ, సరేశ్, వెంకటేశ్, గందె మల్లికార్జున్, తదితరులున్నారు.

రామగిరి మార్చి 13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సెంటినరీకాలనీలో ఘనంగా నిర్వమించారు. ఆర్జీ- 3 ఏరియా టీబీజీకేఎస్ కార్యాలయ ఆవరణలో బర్త్ డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ -3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిల్ సంపత్ రెడ్డి సెంట్రల్ సెక్రటరీలు ఈసంపల్లి రమేశ్, బీ శ్రీకాంత్ రావు, ఏఎల్పీ పిట్ సెక్రటరీ దాసరి మల్లేశ్ నాయకులు అల్లం తిరుపతి, సైండ్ల సత్యనారాయణ, బుద్దె ఉదయ్, హరిప్రసాద్, సందీప్, శివశంకర్, పొన్నం సదయ్య, కొప్పుల సురేశ్ క్రాంతి, వెంకటేశ్, చిరంజీవి పాల్గొన్నారు.



యైటింక్లయిన్ కాలనీ : ఓసీపీ-3లో టీబీజీకేఎస్ నాయకులు



జూలపల్లి : తెలుకుంటలో ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న రఘువీర్‌సింగ్



రామగిరి : కేక్ కట్ చేస్తున్న టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు

## విధి నిర్వహణలో సత్వరం స్పందించాలి

**రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా**

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 13: విధి నిర్వహణలో సత్వరం స్పందించినప్పుడే విలువైన సమాచారం లభిస్తుందని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లోని ఎస్ఐలతో గురు వారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీపీ మాట్లాడారు. తక్షణ స్పందనతో సంఘటనా స్థలానికి చేరుకున్నట్లయితే తగిన సమాచారం దొరుకుతుందన్నారు. ప్రతి అధికారి వ్యక్తిగత జీవితం, సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలన్నారు. దర్బార్ లాంటి కార్యక్రమాలతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రథమంగా స్వీయ రక్షణ పాటించాలని, సమస్యకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని వివరించారు. కమిషనరేట్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

**సాంప్రదాయ పద్ధతిలో వేడుకలు జరుపుకోవాలి**

ఎదుటివారికి ఇబ్బంది లేకుండా, మహిళల పట్ల మర్యాదతో సంప్రదాయ పద్ధతుల్లో ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా గురువారం ప్రకటనలో కోరారు. యువత స్నానాల కోసం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం, గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఖనిలో అర్ధరాత్రి సీపీ తనిఖీలు**

గోదావరిఖనిలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తనిఖీలు చేశారు. సంజయ్‌గాంధీనగర్ రైల్వేట్రాక్, 7ఎల్ఈపీ, 5ఇంక్లైన్, సీఎస్పీ ఏరియాలను తనిఖీలు చేశారు. బొగ్గు అక్రమ రవాణా, గంజాయి, స్క్రాప్ రవాణాను అరికట్టడానికి తనిఖీలు జరిపారు. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, లింగమూర్తి, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

**విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి**

పెద్దపల్లి టౌన్, మార్చి13: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని డీసీపీ కరుణాకర్ ఆదేశించారు. గురువారం రాత్రి పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. సబ్-డివిజన్‌లో నక్సలైట్ల ప్రభావం ఏమైన ఉన్నదా..సరిహద్దులు, నేర చరిత్ర, కేసుల నమోదుపైన, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల సంఖ్య, నమోదవుతున్న కేసుల సంఖ్య వివరాలను ఏసీపీ గజ్జి కృష్ణను అడిగి తెలుసున్నారు. పోలీస్‌స్టేషన్‌ఆవరణ పరిసరాలను పరిశీలించారు. పోలీసుల సంఖ్య, రికార్డులు, సరిహద్దు మ్యాప్‌లను పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్నారు. సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు ఉన్నారు.

## వన్యప్రాణులను వేటాడిన వ్యక్తి అరెస్ట్

ముత్తారం, మార్చి 13: వన్యప్రాణులను వేటాడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మంథని ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేశ్ తెలిపారు. మండలంలోని అడవి శ్రీరాంపూర్‌కు చెందిన కేతిరి అంజిని గురువారం అరెస్టు చేసినట్లు ఎఫ్ఆర్వో తెలిపారు. రెండు కొండ గొర్రెలను వేటాడి వాటి మాంసాన్ని విక్రయించాడని, వాటికి సంబంధించిన తలలు, కాళ్లను ఫ్రిజ్‌లో భద్రపరిచాడని పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు ముత్తారం పోలీసులతో కలిసి అతని ఇంటిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అంజి ఇంట్లోని ఫ్రిజ్ లో రెండు కొండ గొర్రెలకు సంబంధించి న తలలు, కాళ్లు లభ్యం కాగా, వాటిని స్వాధీనం చేసుకొని, అంజిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఎవరైనా వన్యప్రాణులకు హాని కల్పించినా, వాటిని వేటాడినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య, అధికారులు అఫ్జల్ అలీ, సోని కిరణ్, పవన్, ప్రదీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పాఠశాలల సందర్శన

జూలపల్లి, మార్చి 13 : తెలుకుంట, వడ్కాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 'ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్'లో భాగంగా కాచాపూర్, వెంకట్రావ్‌పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులు సందర్శించారు. లైబ్రరీలు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్, గణితశాస్త్ర పరికరాలు, డిజిటల్ తరగతి గదులు, భోదన పద్ధతులు, ఆట స్థలాలు, మౌళిక వసతులు పరిశీలించారు. ప్రైవేట్ బాట పట్టకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రవేశం పొందడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎంఈవో సరస్వతి వెల్లడించారు. ఇక్కడ హెచ్ఎంలు దూస రమేశ్, రవీందర్, యోగేంద్రప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్, అశోక్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొలం బాట

జూలపల్లి, మార్చి 13 : అబ్బాపూర్‌లో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా విద్యుత్‌ను వృధా చేయకుండా కెపాసిటర్లు అమర్చుకోవాలనీ, అతుకులు లేని సర్వీస్ వైర్లు వాడాలని అధికారులు సూచించారు. రైతులు స్వంతంగా రిపేర్లు చేయవద్దని విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనుమతి లేని విద్యుత్ కనెక్షన్లు రెగ్యులరైజ్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఏడీఈ విజయ్‌గోపాల్‌సింగ్, ఏఈ హరీశ్, సబ్‌ఇంజనీర్ జునేశ్ పాల్గొన్నారు.

## బాలల కథల పుస్తకం ఆవిష్కరించిన కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్, మార్చి13: కాల్వశ్రీ రాంపూర్ తహసీల్దార్ గా పని చేస్తున్న పుల్లూరు జగదీశ్వర్‌రావు రచించిన బాలల కథల పుస్తకం టైటిల్స్ ను జిల్లా కలెక్టర్ శ్రీహర్ష గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. 24 కథల బాలల పుస్తకం తెలుగు ఆంగ్ల భాషలలో అందుబాటులో ఉందని, సైన్స్ ను ముఖ్యంగా అందరు విద్యార్థులకు తెలిసేలా చక్కగా చిన్న చిన్న కథలు చెప్పడం జరిగిందని, ఈ పుస్తకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలకు కానుకగా అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, కాల్వశ్రీరాంపూర్ నాయబ్ తహసీల్దార్ శంకర్ లు ఉన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Parveen D/o Ibrahimmuddin (Old Name), H.No. 10-5-11, B.Y. Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Parveen Sulthana D/o Ibrahimmuddin(New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189




శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ

## మంథని జేఎన్‌టీయూలో వీసీ పర్యటన

రామగిరి మార్చి 13:జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టీ కిషన్‌కుమార్ రెడ్డి గురువారం మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించారు. ఇటీవలే వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తన సతీమణి సుజనతో మంథని కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రాంగణంలోని సరస్వతీ మాతకు పూజలు నిర్వహించారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడామైదానంలో ఇటీవల నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టు, అకడమిక్ బ్లాక్1లో మహిళల విశ్రాంతి గదిని వీసీ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కళాశాలకు సంబంధించిన అనుమతులు, ఫ్యాకల్టీ, ఔట్ సోర్సింగ్, విద్యార్థుల సంఖ్య, ల్యాబ్ లు , ప్లేస్మెంట్ వివరాలు వీసీకి తెలిపారు. అనంతరం సింగరేణికి చెందిన రెస్క్యూ జీఎం కె శ్రీనివాస్ డ్డి, ఏరియా వర్క్ షాప్ ఏజీఎం ఎర్రన్న, ఎక్స్‌ప్లోరేషన్ డీజీఎం సుభాష్‌తో సమావేశమయ్యారు. పలు విషయాలపై చర్చించారు. పారిశ్రామిక ప్రాంతం లో ఇంజనీరింగ్ కళాశాల ఉన్నందున ఉద్యోగులు బీటెక్, ఎంటెక్ కోర్సులు చేసుకునే విధంగా కోర్సులను ప్రారంభించాలని కోరా రు. సెమినార్ హాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టెట్సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వీసీ దంపతులను కళాశాల యాజమాన్యం గజమాలతో ఘనంగా సత్కరించారు. ఇన్‌చార్జి లైబ్రేరియన్ రమణ, జూనియర్ అసిస్టెంట్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు కల్పించాలి

పెద్దపల్లి టౌన్, మార్చి13: పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న కొంత మంది డాక్టర్లు ప్రైవేట్ క్లీనిక్‌లు నిర్వహిస్తూ పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా నాయకురాలు జ్యోతి ఆరోపించారు. గురువారం సీపీఎం బృందం సభ్యులు పెద్దపల్లి దవాఖానను శుక్రవారం సందర్శించారు. జిల్లా ప్రధాన దవాఖానలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ, వెంటిలేటర్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని అన్నారు. వార్డుల్లో పరిశుభ్రత పాటించడంలేదని, ఓపీ పేషెంట్లను డాక్టర్లు సరిగాచూడడం లేదని, కొంత మంది వైద్యులు ప్రైవేట్ క్లీనిక్‌లు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దవాఖానకు ఎదురుగా క్లీనిక్‌లు నడుపుతూ డ్యూలు సరిగా చేయడంలేదని, మందులు రాయకుండా తమ దవాఖానకు రావాలని సూచిస్తున్నట్లు పేషెంట్లు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైన దవాఖానలో 24 గంటలు వైద్య సేవలందించాలని, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, వెంటిలేటర్ సౌకర్యం , కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. దవాఖానలో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడంలేదని, తక్షణమే జీతాలు ఇప్పించాలని కోరారు. ఇక్కడ సీపీఎం జిల్లా కమిటీ నాయకులు సీపెల్లి రవీందర్, మోదుంపల్లి శ్రావన్, కల్లేపల్లి అశోక్, జిల్లేల ప్రశాంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**రెండో డివిజన్‌లో పర్యటన**

జ్యోతినగర్, మార్చి 13: ఎన్టీపీసీ పట్టణంలోని రెండో డివిజన్ అన్నపూర్ణకాలనీలో స్థానిక సమస్యలపై గురువారం సీపీఎం డివిజన్ పర్యటన చేట్టింది. కాలనీలో నెలకొన్న సమస్యలను నేరుగా పరిశీలించారు. డ్రైనేజీ నీరు నిల్వతో కాలనీవాసులు దుర్వాసనను భరించలేకపోతున్నారు. రోడ్లు గుంతలు, తాగునీటి సరఫరా లేకపోవడం లాంటి సమస్యలను గుర్తించిన నాయకులు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యను పరిష్కారించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, గుంటి నాగభూషణం, కే రాజయ్య, ఎం సాంబయ్య ఉన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో విధులకు ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 13: ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల అనుసరిస్తున్న మొండివైఖరికి నిరసనగా గురువారం ఆర్ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేశ్ కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింప చేసి మాట్లాడారు. కార్మికులకు వేతనాల పెంపు, అలవెన్సుల అమలు, లాభాల బోనస్‌తో ఇతర కనీస సౌకర్యాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ ఏశారు. ఇక్కడ నాయకులు, కార్మికులు వెంగళ శ్రీనివాస్, మంద మల్లేశ్, మ్యాక క్రాంతి, అనిల్, చింతల ప్రవీణ్, ఆకుల అనిల్, కరుణాకర్, శ్రీధర్ రాము, సదయ్య, రవీందర్ ఉన్నారు.

### ఆవిర్భావ దినోత్సవం


జ్యోతినగర్, మార్చి 13: సమతా సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవం గురువారం సాయంత్రం ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలో జరిగింది. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల, నగేశ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. సమాజ రక్షణ కోసం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏర్పాటు చేసిన సమతా సైనిక్ దళ్ సభ్యులు అణారిన ప్రజల రక్షణ కోసం ఎప్పుడు సిద్ధంగా ఉండాలని సభ్యులకు సూచించారు. ఇక్కడ ముడిమడుగుల సురేశ్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, లవన్ కుమార్, తదితరులు ఉన్నారు.

### అపూర్వ సమ్మేళనం

కోల్‌సిటీ, మార్చి 13: గోదావరిఖనిలో 40 యేళ్ల క్రితం పదో తరగతి చదివిన బాల్యమిత్రులంతా గురువారం ఒకే వేదికపై కలుసుకొని ఆనంద పరవశంలో మునిగిపోయారు. అప్పటి బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో గురువారం సమ్మేళనం ద్వారా అంతా కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలతో మళ్లీ బాల్యంలోకి వెళ్లిపోయారు. ఉన్నత చదువులు చదువుకొని డాక్టర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, కాంట్రాక్టర్లుగా ఎక్కడెక్కతో స్థిరపడి ఉన్న స్థానాల్లో కొనసాగుతూ చాలా యేళ్ల తర్వాత కలుసుకొని మాటకు అందని భావాలతో గడిపారు. ఈ సందర్భంగా తమలో ఒకరైన డాక్టర్ వాసంపల్లి ఆనంద్‌బాబు అటు వైద్యుడిగా, తెలంగాణ ఉద్యమ కారుడిగా రాజకీయాల్లో రాణిస్తూ ఇటీవల తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా చిన్ననాటి మిత్రులంతా శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు బొడ్డుపల్లి రాజమౌళి, పులి మొగిలి, అంజన్‌కుమార్, జల్ల కుమారస్వామి, పాషా, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే

రామగిరి మార్చి 13 : సెంటనరీకాలనీలోని ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అబాకస్ వరల్డ్ బెస్ట్ టీచర్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత ఏ. గంగాధర్ ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల యొక్క విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ఉపాధ్యాయులు రాము, ఇందిరా,అనిస,కోమలత, జ్యోతి, స్వాతి,బిందు, సౌజన్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న జీఎం, ఉద్యోగులు

### క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, మార్చి 13: సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆర్జీ-1 లైజన్ అధికారిగా నూతనంగా ఎన్నికైన పెరుమాళ్ల శ్రీనివాస్ పరిచయ కార్యక్రమం జరిగింది. ఇక్కడ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు చిలుక శ్రీనివాస్, ప్రెసిడెంట్ పీ వసంత్‌కుమార్, ప్రధానకార్యదర్శి వుట్ల దేవాచారి, కోశాధికారి దేవులపల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు చందా శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, కోలా మల్లేశం, హనుమాన్ల నవీన్ ఉన్నారు.

## ఘనంగా ఐలు ఆవిర్భావ దినోత్సవం



కొవ్వొత్తులతో ఐలు సంఘం న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 13: అఖిల భారత న్యాయవాద సంఘం(ఐలు) 40వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందాల శైలజ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిఫ్‌కోర్టు ఎదుట కొవ్వొత్తులతో ర్యాలీ చెపట్టారు. ఇక్కడ ఐలు నాయకులు గోశికప్రకాశ్, రామటెంకి శ్రీనివాస్, ఎరుకల ప్రదీప్‌కుమార్, దాదాసలాం, అసంపల్లి రవీందర్, ఇరుగురాల మహేందర్, నూతి సురేశ్, దూడపాక లింగస్వామి, తదితరులు ఉన్నారు.

## మచ్చుపేటను సందర్శించిన ఎంపీఈవో

ముత్తారం, మార్చి 13: మండలంలోని మచ్చుపేట గ్రామాన్ని ఎంపీడీవో సురేశ్ గురువారం సందర్శించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పలు రికార్డులు, చిన్నారులకు అందించే పోషకాహారాన్ని పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువు దగ్గరుండి చూయించారు. ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు ముగ్గు పోసి, పనులను ప్రారంభించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

మంథని, మార్చి13: ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణిలకు అందుతున్న సేవలను, ప్రయాణీకులకు ఇంకా మెరుగైన సేవలను అందించేందుకు వీలుగా డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డీఎం శ్రవణ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11నుంచి 12గంటల వరకు 7382825923కు ఫోన్ చేసి ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.